క్లుప్తంగా

రేపు హుజూర్‌నగర్‌లో ఆర్‌.కృష్ణయ్య రోడ్‌షో

హుజూర్‌నగర్‌ : హుజూర్‌నగర్‌ ఆల్‌ ఇండియా ఫార్వర్డ్‌ బ్లాక్‌ పార్టీ అభ్యర్థి, బీసీ వర్గానికి చెందిన పిల్లుట్ల రఘు విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలో ఈనెల 27వ తేదీన నిర్వహించే ఎన్నికల ప్రచార రోడ్‌ షోలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్‌.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్‌గౌడ్‌ తెలిపారు. శనివారం పట్టణంలోని బీసీ భవన్‌లో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ధూళిపాల శ్రీనివాస్‌, ధనుంజయనాయుడు, బి.గోవిందరావు, అంజి, దీప, బండి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌, రమణ, కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్‌ బ్యాలెట్‌లో 39 ఓట్లు

నడిగూడెం : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నడిగూడెం మండలానికి చెందిన 39 మంది ఓటర్లు పోస్టల్‌ బ్యాలెట్‌ ద్వారా ఓటు వేసినట్లు తహసీల్దార్‌ హేమామాలిని శనివారం విలేకరులకు తెలిపారు. మండలంలో మొత్తం 41 మంది పోస్టల్‌ బ్యాలెట్‌ కోసం నమోదు చేసుకోగా, ఒకరు చనిపోగా, మరొకరు అనారోగ్యంతో వైజాగ్‌కు వెళ్లినట్లు, 39 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు ఆమె వెల్లడించారు.

వ్యాసరచన పోటీల్లో కళాశాల విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్‌


కోదాడఅర్బన్‌ : భగవాన్‌ సత్యసాయి బాబా 98వ జయంతి సందర్భంగా సూర్యాపేటలో సత్యసాయి సేవా మందిరం ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణలో పచ్చదనం ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో కోదాడలోని ఎస్‌ఆర్‌ఎస్‌ కళాశాల విద్యార్థి మొక్క గణేష్‌ ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి సాధించినట్లు ఆ కళాశాల చైర్మన్‌ వడ్డే రాజేష్‌ చౌదరి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గణేష్‌ను సత్కరించారు. డైరెక్టర్‌ మనోహర్‌రెడ్డి, కార్యదర్శి యేసు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్‌ వేణుగోపాల్‌, అధ్యాపకులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు


గోదాదేవికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద గోదాదేవి, శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం రెండవరోజు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, సేవాకాలం, బాలభోగం, ఉదయం 9 గంటలకు నిత్యారాధన తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్‌ గందు సైదులు, ధర్మకర్తలు సురభి కుషల్‌, పూర్ణ, సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌ చార్యులు, కిరణ్‌కుమార్‌గౌడ్‌, ఉపేందర్‌, రమేష్‌, భక్తులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న సింగారెడ్డి అప్పిరెడ్డి

అనంతగిరి : మండలంలోని మొగలాయికోటలో నిరుపేద కుటుంబాలకు చెందిన పారానంది దీనమ్మ, గోపాలదాసు సురేష్‌లు అనారోగ్యంతో మంచానికే పరిమితం అయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో వారు వైద్యం కూడా చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో గ్రామానికి చెందిన నాయకుడు సింగారెడ్డి అప్పిరెడ్డి ఇరువురు కుటుంబాలకు శనివారం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.పదివేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన కోండ్రు ప్రకాశం శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా దహనసంస్కారాల నిమిత్తం కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట గ్రామపెద్దలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటరత్నం, కోండ్రు అనిల్‌, పద్మారావు, పూర్ణ, శ్రీకాంత్‌, జయరాజ్‌, శ్రీను, ప్రభాకర్‌, గురవయ్య, శివ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

నడిగూడెం : మండలంలోని చాకిరాల, రత్నవరం, శ్రీరంగాపురం గ్రామాల్లో కోదాడ స్వతంత్ర అభ్యర్థి పచ్చిగోళ్ల రామకృష్ణ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నాయకులు సైదులు, గోపయ్య, మంగమ్మ, వెంకటయ్య పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇస్తాం

- హుజూర్‌నగర్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌ : రాష్ట్రంలో కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు అందజేస్తామని హుజూర్‌నగర్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్‌ హాల్‌లో నిర్వహించిన గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తమ్‌తో పాటు గిరిజన నాయకులను శాలువాలు, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్‌, సైకిలాబ్‌ నాయక్‌, మంజునాయక్‌, గోపాల్‌నాయక్‌, మోతీలాల్‌ నాయక్‌, చోక్లా నాయక్‌, సైదులు నాయక్‌, భాస్కర్‌, లకావత్‌ సైదులు, బాబూనాయక్‌, ప్రజాప్రతినిధులు, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.


గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఉత్తమ్‌, చిత్రంలో కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌

అరాచక పాలనను అంతమొందించాలి

గరిడేపల్లి : బీఆర్‌ఎస్‌ అరాచక పాలనను ప్రజలు ఓటు ద్వారా అంతమొందించాలని ఎంపీ ఉత్తమ్‌ అన్నారు. శనివారం కుత్బుషాపురంలో పీసీసీ ప్రచార కార్యదర్శి కటిక రమేష్‌ ఆధ్వర్యంలో బీజేపీ అధ్యక్షుడు గడ్డం అరవింద్‌, కార్యదర్శి పాలెల్లి సైదులుతో పాటు పలువురు యాదవులు, బీఆర్‌ఎస్‌ నాయకులు మూకుమ్మడిగా కాంగ్రెస్‌ అభ్యర్థి ఉత్తమ్‌ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆకుల కృష్ణ, కారింగుల లింగయ్య, సురభి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నియోజకవర్గంపై ఉత్తమ్‌ది చుట్టపుచూపే

- హుజూర్‌నగర్‌ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్‌ : నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్‌ పార్టీ ధ్యేయమని హుజూర్‌నగర్‌ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మర్రిగూడెం, కరక్కాయలగూడెం, బూరుగడ్డ, గోపాలపురం, లింగగిరి, శ్రీనివాసపురం తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వచ్చేవారని, గ్రామానికి ఒకరిద్దరు కాంగ్రెస్‌ నాయకులను పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. సామాన్యులు ఎవరైనా ఆయనను కలవడానికి వెళ్తే కనీసం మాట్లాడే అవకాశం ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. తాను ప్రజల మధ్య ఉండే నాయకుడినని, ప్రజల కోసం పని చేసేవాడినని, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకురాలు కాసోజు శంకరమ్మ, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌లు కీత జయమ్మధనమూర్తి, షేక్‌ సలీమారంజాన్‌, గల్లా సైదులు, పత్తిపాటి రమ్యానాగరాజు, ఎంపీటీసీ రాజారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవకుడిగా పనిచేస్తా.. ఆశీర్వదించండి

హుజూర్‌నగర్‌ : ప్రజలు ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదిస్తే సేవకుడిగా పనిచేస్తానని బీఆర్‌ఎస్‌ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయినిగూడెం, జంగాలగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మాజీ ఇన్‌చార్జ్‌ కాసోజు శంకరమ్మ, మాజీ ఎంపీపీ నర్సింగ్‌ వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్‌ జిల్లా, మండల నాయకులు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్‌ : మర్రిగూడెంలో బీఆర్‌ఎస్‌ అభ్యర్థి సైదిరెడ్డికి హారతి ఇస్తున్న మహిళ


హుజూర్‌నగర్‌ : మాధవరాయినిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సైదిరెడ్డి

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- కోదాడ కాంగ్రెస్‌ అభ్యర్థి పద్మావతి

మోతె : తెలంగాణలో కాంగ్రెస్‌ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోదాడ కాంగ్రెస్‌ అభ్యర్థి నలమాద పద్మావతి కోరారు. శనివారం మండలంలోని గోపతండా, నేరడవాయి, తుమ్మగూడెం, నర్సింహాపురం, ఉర్లుగొండ, రావికుంటతండా, కూడలి, కరక్కాయలగూడెం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ వేల కోట్ల రూపాయల సొమ్మును దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశశ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్‌ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సింగిల్‌ విండో మాజీ చైర్మన్‌ మైనంపాటి గుర్వారెడ్డి, కిసాన్‌ సెల్‌ రాష్ట్ర కోఆర్డినేటర్‌ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాతృనాయక్‌, ఉర్లుగొండ సర్పంచ్‌ మామిడి అనిత వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి మాజీ సర్పంచ్‌ నంద్యాల అరుణమ్మ, సీమ చిన వెంకటరెడ్డి, ఎలుగు వీరన్న, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కోదాడరూరల్‌ : మండల పరిధిలోని గణపవరంలో పీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్‌ కేఎల్‌ఎన్‌ ప్రసాద్‌ ఆధ్వర్యంలో సురగాని నాగేంద్రబాబుతో పాటు పది బీఆర్‌ఎస్‌ కుటుంబాల వారు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేఎల్‌ఎన్‌ ప్రసాద్‌ మాట్లాడుతు నీతివంతమైన పాలన కావాలంటే కాంగ్రెస్‌ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఇర్ల సీతారాంరెడ్డి, నారపరెడ్డి, ప్రసాద్‌, సత్యం, శ్రీనివాస్‌ తదితరులు ఉన్నారు.


కోదాడరూరల్‌ : గణపవరంలో కేఎల్‌ఎన్‌ ప్రసాద్‌ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు


మోతె : గోపతండాలో ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్‌ అభ్యర్థి పద్మావతి


కోదాడలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు

మహిళలకు అండగా కాంగ్రెస్‌ పార్టీ

కోదాడ : కాంగ్రెస్‌ పార్టీ మహిళలకు అండగా ఉండబోతుందని, ప్రతి మహిళ కాంగ్రెస్‌ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్‌ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డిని గెలిపించాలని పలువురు మహిళలు కోరారు. శనివారం పట్టణ పరిధిలోని శ్రీనగర్‌ కాలనీ 16వ వార్డులో కాంగ్రెస్‌ పార్టీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి, వైస్‌ ఎంపీపీ మల్లెల రాణి, ముత్తవరపు లక్ష్మి, పద్మ, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తేనే మేలు

కోదాడరూరల్‌ : కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని రామలక్ష్మీపురంలో ఎన్‌ఆర్‌ఐ సాముల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఇతర మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కొప్పుల శ్రీనివాసరెడ్డి, అన్నెం పాపిరెడ్డి, సాగర్‌రెడ్డి, కన్నారెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ పార్టీ నుంచి బహిష్కరణ

మునగాల : కాంగ్రెస్‌ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి మండవ చంద్రయ్యను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రయ్య ఇతర పార్టీల నాయకులతో కుమ్మక్కై కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలను, పార్టీని కించపరిచేవిధంగా వాట్సాప్‌ పోస్టులు పెడుతుండడంతో బహిష్కరణ వేటు వేసినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల బోస్‌, దేవినేని రవి, పనస విజయ్‌కుమార్‌, నరేందర్‌రెడ్డి, సామియేలు, ఉమా మహేశ్వరరావు, అప్పారావు, సింహాద్రి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా..

కలకోవకు చెందిన కాంగ్రెస్‌ పార్టీ మండల నాయకుడు మండవ చంద్రయ్య శనివారం రాజీనామా చేశాడు. పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలను మోసం చేస్తున్న తీరుకు నిరసనగా విరక్తి చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ పార్టీ సానుభూతిపరుడిగా ఉంటానన్నారు.

ప్రజలకు భద్రత, భరోసా కల్పించడమే లక్ష్యం

- ఎస్పీ రాహుల్‌ హెగ్డే

హుజూర్‌నగర్‌ : ఎన్నికల్లో ప్రజలకు భద్రత, భరోసా కల్పించడమే లక్ష్యం అని జిల్లా ఎస్పీ రాహుల్‌ హెగ్డే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హుజూర్‌నగర్‌ నియోజకవర్గంలో పోలీసులు నిర్వహిస్తున్న కార్డన్‌ సెర్చ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌లో పోలీసులకు పలు సూచనలు చేశారు. తనిఖీలలో మహిళలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ సమీపిస్తున్నందున ప్రజలకు మెరుగైన భద్రత, రక్షణ కల్పించడంలో భాగంగా హుజూర్‌నగర్‌, మఠంపల్లి, పెదవీడు, చింతలపాలెం, దొండపాడులో పోలీసు కార్డన్‌ సెర్చ్‌ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు అపరిచితులకు, కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, జాగ్రత్తలు పాటించాలని కోరారు. పౌరులు గొడవలకు వెళ్లవద్దని కోరారు. తనిఖీల్లో నియోజకవర్గ పోలీస్‌ నోడల్‌ అధికారి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ ప్రకాష్‌, సీఐలు రామలింగారెడ్డి, రాము, పారామిలిటరీ అధికారులు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌ పోలీస్‌ స్టేషన్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ రాహుల్‌ హెగ్డే

అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- కోదాడ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌

కోదాడ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మితే నిండా మునుగుతామని, అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడే బీఆర్‌ఎస్‌నే గెలిపించాలని బీఆర్‌ఎస్‌ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ కోరారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని నయానగర్‌లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నయానగర్‌ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతుండడంతో 33 కేవీలైన్‌ను తాను ఎంతో కష్టపడి మార్పించానని, ఈ విషయాన్ని నయానగర్‌ ప్రజలు గుర్తుంచుకొని తనకు ఓటు వేయాలని కోరారు. పట్టణంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పేదింటి ముస్లిం ఆడపిల్లల కోసం షాదీ ముబారాక్‌ పథకం అమలు చేస్తూ అండగా నిలిచిన కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ, ఎస్‌కె షఫీ, కల్లూరి పద్మజ, గడ్డం సూర్యారెడ్డి, డాక్టర్‌ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.


కోదాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మల్లయ్యయాదవ్‌, శశిధర్‌రెడ్డి, చైర్‌పర్సన్‌

మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలి

నడిగూడెం : బీఆర్‌ఎస్‌ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, నాయకులు భోనగిరి ఉపేందర్‌, జలీల్‌, మహేష్‌గౌడ్‌, శ్రీను, మౌలానా, ధనయ్య, వీరబాబు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.


నడిగూడెం : రామాపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు

బీఆర్‌ఎస్‌ గెలిస్తే పథకాలు అందుతాయి

మునగాల : కోదాడ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండలంలోని కలకోవతో పాటు పలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్లయ్య యాదవ్‌ను తిరిగి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు కేసగాని వెంకటేశ్వర్లు, వల్లపురెడ్డి రామిరెడ్డి, చింతల శ్రీనివాస్‌, కోరుట్ల సైదులు, పోలంపల్లి వీరు, వెంకటనారాయణ, బాబు, లక్ష్మీనారాయణ, మట్లయ్య, నవీన్‌, రషీద్‌, కొంపెల్లి వీరబాబు, నరసింహారావు, వీరబాబుగౌడ్‌, లక్ష్మీనారాయణ, చినసైదులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలి


మునగాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

మునగాల : కోదాడ సీపీఎం అభ్యర్థి, వ్యవసాయ కార్మిక ఉద్యమ నేత, నీతి, నిజాయితీ గల మట్టిపల్లి సైదులుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంతో పాటు నారాయణగూడెం, రేపాల, ఆకుపాముల గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మతోన్మాద బీజేపీని ఓడించాలని, ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సీపీఎం అభ్యర్థిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూర స్వరాజ్యం, నాయకులు షేక్‌ సైదా, వెంకటేశ్వర్లు, ఆరె.రామకృష్ణారెడ్డి, స్టాలిన్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు దళితుల మద్దతు

హుజూర్‌నగర్‌ : అంబేద్కర్‌ ఆశయ సాధనకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్‌ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్‌ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ కె.పెంటయ్య తెలిపారు. శనివారం పట్టణంలోని టౌన్‌ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ పార్టీ అభ్యర్థి సైదిరెడ్డిని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.వెంకటనారాయణ, ఎం.వెంకటేశ్వర్లు, పి.కాటయ్య, ఎం.నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, బుడ్డమ్మ, వినయ్‌, సంధ్య పాల్గొన్నారు.

బీఎస్పీని ప్రజలు ఆదరించాలి


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్‌

మునగాల : కోదాడ నియోజకవర్గంలో ప్రజలు బీఎస్పీని ఆదరించాలని ఆ పార్టీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్‌ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొండ భీమయ్య గౌడ్‌, నియోజకవర్గ కార్యదర్శులు రాంబాబు, సురేందర్‌, మండల పార్టీ అధ్యక్షుడు కోట మన్మథుడు, నాయకులు సొంపంగు కార్తీక్‌, నవీన్‌, కోట సైదిబాబు, ఎస్‌.బాబు, జ్యోతిబసు, పండు, గోపి తదితరులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నిత్య కల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు శనివారం విశేషంగా నిర్వహించారు. స్వామిఅమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు అలంకరించి కల్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని క్షేత్రంలో గల శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌, ఈఓ నవీన్‌, అర్చకులు, పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

మఠంపల్లి : మట్టపల్లి పుణ్య క్షేత్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ చెన్నూరు మట్టపల్లిరావు శనివారం తెలిపారు. ఈ నెల 26న సాయంత్రం పార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల భక్తులు భారీగా తరలివచ్చి కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు వెలిగిస్తారన్నారు. దర్శనాలకు క్యూలైన్లు, లడ్డూ ప్రసాదాలు సిద్ధం చేశామని చెప్పారు. ధర్మకర్త విజయ్‌కుమార్‌, వెంకటనారాయణ, కొండల్‌రెడ్డిచ మన్నెంశేషిరెడ్డి, కామేశ్వరమ్మ, ఈఓ నవీన్‌,అర్చకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడాలి

కోదాడఅర్బన్‌ : మేధావులు, అధ్యాపకులు, విద్యార్థులు రాజ్యాంగ విలువలను కాపాడాలని కేఆర్‌ఆర్‌ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ ఎం నాగు అన్నారు. శనివారం కోదాడలోని కేఆర్‌ఆర్‌ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ నాగు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు సైదమ్మ, ఎస్‌ఎమ్‌ రఫీ, జీఎల్‌ఎన్‌ రెడ్డి, రాంబాబు, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్‌ ప్రచారం


మునగాల : మాధవరంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్‌ పార్టీ మహిళా నాయకులు

మునగాల : కోదాడ కాంగ్రెస్‌ అభ్యర్థి పద్మావతి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండల కేంద్రంతో పాటు ముకుందాపురం, తాడువాయి, గణపవరం గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నల్లపాటి శ్రీనివాస్‌, ఉప్పుల జానకిరెడ్డి, భీమపంగు శంకర్‌, అమరబోయిన మట్టయ్య, కేతిరెడ్డి మోహన్‌రెడ్డి, బూత్‌ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైదిరెడ్డి గెలవాలని యువకుల పాదయాత్ర

హుజూర్‌నగర్‌రూరల్‌ : మూడున్నర సంవత్సరాలలో హుజూర్‌నగర్‌ నియోజకవర్గాన్ని ఎనలేని అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్‌ పార్టీ యూత్‌ నాయకుడు అనంత్‌ కర్ణాకర్‌ కోరారు. సైదిరెడ్డి గెలుపు కోరుతూ శనివారం గరిడేపల్లి మండలం పొనుగోడు నుంచి కోదాడ మండలం ఎర్రారంలోని దూళ్లగుట్ట బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రకు ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి సతీమణి శానంపూడి రజిత హుజూర్‌నగర్‌ మండల కేంద్రంలో స్వాగతం పలికారు. వారి వెంట మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ జక్కుల నాగేశ్వరరావు, గరిడేపల్లి మండల బీఆర్‌ఎస్‌ అధికార ప్రతినిధి రామ్‌సైదులు, కుంట సైదులు, జోగు రవీందర్‌రెడ్డి, గురుమూర్తి, అంజి, నరహరి, నాగయ్య, మధు, వీరబాబు, శోభన్‌, గోపి, నాగరాజు, సతీష్‌ తదితరులు ఉన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్‌ : పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత

బీఆర్‌ఎస్‌ నాయకుల బైక్‌ ర్యాలీ


పుల్గంబండతండాలో బైక్‌ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

నేరేడుచర్ల : బీఆర్‌ఎస్‌ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని పుల్గంబండతండా, జగనాతండా, మూసీఒడ్డుతండా, రామకృష్ణతండా, చిన్నతండా, ముత్యాలమ్మకుంటలో బీఆర్‌ఎస్‌ నాయకులు, కార్యకర్తలు బైక్‌ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్‌ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఇన్‌చార్జ్‌లు చెన్నబోయిన సైదులు, రంగాచారి, పంగ శ్రీను, సర్పంచ్‌ సైదమ్మ, సైదానాయక్‌, లావూడి శ్రీనునాయక్‌, గ్రామ అధ్యక్షుడు సైదానాయక్‌, నాయకులు బాలునాయక్‌, నాగులునాయక్‌ తదితరులు ఉన్నారు.

మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలి

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంలో శనివారం బీఆర్‌ఎస్‌ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా సైదయ్య, ఎంపీటీసీ బెల్లంకొండ రమణనాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు సొసైటీ చైర్మన్‌ జనార్దన్‌, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్‌, తదితరులు పాల్గొన్నారు.

చిమిర్యాల గ్రామంలో..

కోదాడరూరల్‌ : మండల పరిధిలోని చిమిర్యాలలో బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికుడైన మల్లయ్యయాదవ్‌ను మరోసారి గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌ గడిపూడి శ్రీకాంత్‌, ఎంపీటీసీ సౌజన్యబాలకృష్ణ, విష్ణువర్ధన్‌ తదితరులు ఉన్నారు.


కోదాడరూరల్‌ : చిమిర్యాలలో ప్రచారంలో భాగంగా దోశలు వేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు